క్లుప్తంగా

కార్పొరేటర్లకు దోచిపెడుతున్న కేంద్రం



మాట్లాడుతున్న సీపీఎం జిల్లా కార్యదర్శి బి.బలరాం

పెనుగొండ: సహజ సంపదను కార్పొరేట్లకు కేంద్ర ప్రభుత్వం దోచిపెడుతోందని సీపీఎం జిల్లా కార్యదర్శి బి.బలరాం విమర్శించారు. మంగళ వారం సాయంత్రం ఆచంటలోని ప్రజా సంఘాల కార్యాలయంలో జరిగిన పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో ఆయన మాట్లా డారు. మోడీ మోసపూరిత విధానాలకు టీడీపీ వంత పాడుతోందన్నారు. ప్రజా సమస్యలే అజెండాగా ఈనెల 7, 8, 9 తేదీల్లో రాష్ట్ర జాత జిల్లాలో పర్యటిస్తుందని తెలిపారు. ఈ జాతకు సీపీఎం నాయకులు, కార్యకర్తలు, శ్రేయో భిలాషులు తరలిరావాలన్నారు. అనంతరం 15న విజయవాడలో జరిగే బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. సమావేశం లో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కేతా గోపాలన్, పెనుగొండ, పెనుమంత్ర మండలాల కార్యదర్శులు ఎస్.వెంకటేశ్వరరావు, సుబ్బరాజు తదితరులు పాల్గొన్నారు.

నాయీ బ్రాహ్మణుల పింఛన్ అర్హత వయస్సు తగ్గించాలి



జిల్లా నాయీ బ్రాహ్మణ కార్యవర్గ సభ్యులు

పాలకొల్లు అర్బన్: నాయీ బ్రాహ్మణులకు పింఛన్ అర్హత వయస్సును 50 ఏళ్లకు తగ్గించాలని సంఘ జిల్లా అధ్యక్షుడు గుమ్మలూరి శ్రీహరి, ప్రధాన కార్యదర్శి కొడవర్తి శివప్రసాద్ ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం పట్టణంలోని నాయీ బ్రాహ్మణ కమ్యూనిటీ హాలులో జిల్లా నాయీ బ్రాహ్మణ సేవా సంఘ ప్రథమ కార్యవర్గ సమావేశం సంఘ గౌరవాధ్యక్షుడు ఉప్పలపు పెద్దిరాజు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడారు. జిల్లాలో నాయీ బ్రాహ్మణలకు ఏ కష్టమొచ్చినా సంఘ జిల్లా నాయకత్వం ముందుంటుందన్నారు. ఈ సందర్భంగా సంఘ నాయకులను సత్కరించారు. జిల్లా ఉపాధ్యక్షుడు గోపి, తమిరి వెంకటేశ్వరరావు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

ఆరోగ్య సురక్ష శిబిరాలు విజయవంతం

జిల్లాలో అత్యధికంగా ఓపీ కేసుల నమోదు

పాలకొల్లు అర్బన్: జగనన్న ఆరోగ్య సురక్షా శిబిరాలు జిల్లా వ్యాప్తంగా విజయవంతంగా ముగిశాయని, జిల్లాలో అత్యధికంగా 3,33,944 కేసులు నమోదైనట్లు జిల్లా వైద్యాధికారి డాక్టర్ ఉమామహేశ్వరరావు చెప్పారు. పాలకొల్లు మండలం వరిధనంలో మంగళ వారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ఆయన పరిశీలించారు. ఏరియా ఆసుపత్రి, ఏపీవీపీ, ఐఎంఏ వైద్యులు శిబిరాల్లో పాల్గొని రోగులకు సేవలందించారన్నారు. ప్రత్యేక వైద్య నిపుణులు సైతం శిబిరాల్లో పాల్గొని రోగులను పరీక్షించి ఉచిత సలహాలందించారన్నారు. వైద్య సిబ్బంది, సచివాలయ ఉద్యోగులు, మండల పరిషత్ అధికారులు, ఐసీడీఎస్ సిబ్బంది రోగులకు సేవలందించారన్నారు. వీరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. శిబిరంలో ఆరోగ్యశ్రీకి రిఫర్ చేసిన కేసులను ఫ్యామిలీ ఫిజిషియన్ రోగుల ఇళ్లకు వెళ్లి పరిశీలిస్తారన్నారు. వైద్య శిబిరాల్లో పురుషులు 1,31,876 మంది, మహిళలు 1,58,411 మంది, గర్భిణులు 4,566 మంది వైద్యసేవలు పొందారన్నారు. 5068 మందిని ఆరోగ్యశ్రీకి రిఫర్ చేశామన్నారు. శిబిరాల్లో 67 రకాల మందులను 3,33,944 మంది వినియోగించుకున్నారు. 32,151 మందికి రక్త పరీక్షలు నిర్వహించామన్నారు. 118 మంది క్షయ రోగులు, హైపర్ టెన్షన్‌తో 2327 మంది, 1926 మంది సుగర్ వ్యాధిగ్రస్తులు, 16 లెప్రసీ రోగులను జగనన్న ఆరోగ్య సురక్షా శిబిరాల్లో గుర్తించినట్లు చెప్పారు. ఎంపీడీవో సంగాని వెంకటేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి రాజా, ఆరోగ్య విస్తరణాధికారి గుడాల హరిబాబు, హెఎస్ సుబ్బారావు, పీహెచ్ఎన్ రత్నకుమారి, హెచ్‌వీలు పి.మీరమ్మ, స్వర్ణలత, ఏఎన్ఎం సుధారాణి, ఎంఎల్‌హెచ్‌పీ ఎస్తేరురాణి, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్‌గా సరస్వతి బాధ్యతల స్వీకరణ

ఆకివీడు: దుంపగడపలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్‌గా పీఎస్ సరస్వతీ దేవి మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఆమెకు ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ ఎం.బ్రహ్మం బాధ్యతలు అప్పగించారు. విజయవాడలోని ఎస్ఆర్ఆర్ అండ్ సీవీఆర్ ప్రభుత్వ జూనియర్ కాలేజీలో అధ్యాపకురాలిగా పనిచేస్తూ ఆమె ఇక్కడకు బదిలీ అయ్యారు.

పైపులైన్ అభివృద్ధి పనులు

భీమవరం అర్బన్: భీమవరం మండలం ఎల్‌వీఎన్ పురం గ్రామ పంచాయతీలోని పల్లిపాలెంలో పైపులైన్ అభివృద్ధి పనులు వేగంగా నిర్వహిస్తున్నారు. గతంలో పల్లిపాలెం గ్రామానికి తాగునీరు సరిగా రాకపోవడంతో సర్పంచ్ కేతా నాగబాబు, గ్రామస్తులు ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే రూ.29 లక్షలు మంజూరు చేసి సమస్యను పరిష్కరించారు.

పేదల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ

వైఎస్సార్ సీపీ పాలకొల్లు నియోజకవర్గ ఇన్‌చార్జ్ గుడాల గోపి



పాలకొల్లు మండలం వరిధనంలో రోగులకు మందుల కిట్లు అందజేస్తున్న గోపి

పాలకొల్లు అర్బన్: పేదల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ పెట్టి వాడవాడలా ఆరోగ్య రక్ష శిబిరాలు నిర్వహిస్తున్నట్లు వైఎస్సార్ సీపీ పాలకొల్లు నియోజకవర్గ ఇన్‌చార్జ్ గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) చెప్పారు. పాలకొల్లు మండలం వరిధనంలో మంగళవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. పట్టణంలో విలీనమవుతున్న వరిధనం అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెడతానన్నారు. వాటర్ ట్యాంక్ పనులు పూర్తికాగానే పైపులైన్ విస్తరణకు నిధులు మంజూరు చేయిస్తానన్నారు. జనవరి 1 నుంచి పింఛన్ రూ.3వేలు అందించనున్నట్లు చెప్పారు. అలాగే జనవరి 10 నుంచి 20 వరకు ఆడుదాం.. అందరం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు గోపి వివరించారు. శిబిరంలో వైద్య సేవలందించిన డాక్టర్లు లీనా సుప్రియ, నవ్యజీవన్, కె.ప్రభాకరరెడ్డి, సుధీర్, గంగాభవాని, ఎంపీడీవో సంగాని వెంకటేశ్వరరావు, ఆరోగ్య విస్తరణాధికారి గుడాల హరిబాబులను గోపి శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మెడికల్ ఆఫీసర్లు 1,016 మంది రోగులను పరీక్షించి ఉచితంగా మందులు అందజేశారు. అలాగే 22 మందికి ఆరోగ్యశ్రీలో శస్త్ర చికిత్సలు అవసరమని గుర్తించారు. 120 మందికి కంటి పరీక్షలు చేశారు. వీరిలో 70 మందికి కళ్ల జోళ్ల పంపిణీకి, అలాగే 15 మందికి కంటి శస్త్ర చికిత్సలు చేయడానికి చర్యలు తీసుకున్నారు. కార్యక్రమంలో పార్టీ దెందులూరు నియోజకవర్గ పరిశీలకుడు యడ్ల తాతాజీ, ఎంపీపీ చిట్టూరి కనకలక్ష్మి, జెడ్పీటీసీ నడపన గోవిందరాజుల నాయుడు, సర్పంచ్‌లు యాండ్ర లక్ష్మీకుమారి, రాపాక నగేష్ కరుణాకర్, ఎంపీటీసీ చింతపల్లి సాయిబాబా, సొసైటీ అధ్యక్షుడు వేండ్ర సింహాచలం, పార్టీ మండల కన్వీనర్ విప్పర్తి ప్రభాకరరావు, గవర కార్పొరేషన్ డైరెక్టర్ బొడ్డేటి సూర్యనారాయణ, ఉప సర్పంచ్ యాండ్ర గోపి, ఏఎంసీ మాజీ చైర్మన్ సాలా నరసయ్య, మండెల నాని, పార్టీ గ్రామ కమిటీ నాయకులు వర్ధనపు మోహన్‌రావు, చీర్ల ధర్మరాజు, కవురు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నరసాపురంలో 1,486 ఉపాధి పనుల గుర్తింపు



కొప్పర్రు గ్రామసభలో మాట్లాడుతున్న ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్ బాబూరావు

నరసాపురం రూరల్: మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా 2024–2025 సంవత్సరంలో చేపట్టేందుకు గానూ మండల వ్యాప్తంగా 1,486 పనులను గుర్తించినట్లు ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్ కోట బాబూరావు తెలిపారు. మంగళవారం మండలంలోని కొప్పర్రులో జరిగిన గ్రామసభలో ఆయన మాట్లాడారు. ఈనెల 16వ తేదీ నుంచి చేపట్టిన గ్రామసభలు నేటితో ముగిసినట్లు తెలిపారు. గుర్తించిన పనులు గ్రామసభ, పంచాయతీ ఆమోదం పొంది తీర్మానాలు సిద్ధం చేస్తారన్నారు. గ్రామసభల ద్వారా పనులు గుర్తించడం, లేబర్ బడ్జెట్ రూపకల్పనతో పాటు ఉపాధి కూలీ కుటుంబానికి వంద రోజులు పని కల్పించేలా చర్యలు తీసుకుంటారని చెప్పారు. ఆమోదం పొందిన పనులకు ప్రతిపాదనలు తయారు చేసి ఉన్నతాధికారులకు నివేదించి అనుమతులు తీసుకుంటామన్నారు. సర్పంచ్ నల్లి వరలక్ష్మీ జేమ్స్ అధ్యక్షతన జరిగిన గ్రామసభలో రైతులు, ఉపాధి కూలీలు, గ్రామస్తులు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధికి సహకరిస్తా..



ఎమ్మెల్సీ శ్రీనివాస్‌ను సత్కరిస్తున్న క్షత్రియ సంక్షేమ పరిషత్ నాయకులు, రసధుని సభ్యులు

ఎమ్మెల్సీ కవురు శ్రీనివాస్

పాలకొల్లు అర్బన్: ప్రజలకు చేరువగా ఉంటూ నియోజకవర్గ అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని ఎమ్మెల్సీ కవురు శ్రీనివాస్ హామీ ఇచ్చారు. క్షత్రియ సంక్షేమ పరిషత్, రసధుని సంయుక్త ఆధ్వర్యాన మంగళవారం స్థానిక క్షత్రియ సంక్షేమ పరిషత్ భవనంలో ఆయనను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాజకీయంగా తనను గుర్తించి డీసీసీబీ, జిల్లా పరిషత్ చైర్మన్, ఎమ్మెల్సీ వంటి ఉన్నత పదవులు కల్పించినందుకు రుణపడి ఉంటానన్నారు. క్షత్రియ సంక్షేమ పరిషత్ అధ్యక్షుడు బీహెచ్ విశ్వనాథరాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ప్రముఖ అష్టావధాని బులుసు అపర్ణతో అష్టావధానం నిర్వహించారు. డాక్టర్ కడిమిళ్ల వరప్రసాద్ గురు సహప్రావధాని సంచాలకులుగా వ్యవహరించారు. పృచ్ఛకులుగా మంకు శ్రీను, కె.మీనాక్షి, సీవీవీ సత్యనారాయణమూర్తి, అంగర మానస, సీహెచ్ అన్నపూర్ణేశ్వరరావు, సీహెచ్ సత్యనారాయణ, గిడుగు శ్రీనివాసరావు, వీవీఎస్ఎన్ రాజు వ్యవహరించారు. కార్యక్రమంలో పొత్తూరి రామాంజనేయరాజు, కేవీ కృష్ణవర్మ, కలిదిండి రామరాజు, కనుమూరు వెంకట రామకృష్ణంరాజు, కొట్టి భాస్కరరావు, కె.వెంకటపతి వర్మ, పీవీ సూర్యనారాయణ, డాక్టర్ కేఎస్‌పీఎస్ వర్మ, డీవీఎస్ రాజు, అడబాల వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

‘సాక్షి’ స్పెల్‌బీకి విశేష స్పందన



పాలకొల్లు అర్బన్: పాలకొల్లులో పరీక్షకు హాజరైన విద్యార్థులు



నరసాపురం: పరీక్ష రాస్తున్న విద్యార్థులు

నరసాపురం: సాక్షి ఆధ్వర్యాన ప్రతి ఏటా రాష్ట్ర వ్యాప్తంగా పలు విద్యా సంస్థల్లో నిర్వహించే స్పెల్‌బీ పరీక్షను మంగళవారం నరసాపురం ఆదిత్య ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో నిర్వహించారు. ఇంగ్లీష్ విభాగంలో నిర్వహించిన ఈ పరీక్షకు విద్యార్థుల నుంచి విశేష స్పందన లభించింది. 102 మంది విద్యార్థులు పరీక్ష రాశారు. ఈ సందర్భంగా ఆదిత్య విద్యాసంస్థల డైరెక్టర్ ఎస్‌బీ రాఘవరెడ్డి మాట్లాడుతూ స్పెల్‌బీ పోటీ పరీక్ష ద్వారా గత కొన్నేళ్లుగా సాక్షి చేస్తున్న ప్రయత్నం అభినందనీయమన్నారు. ఇంగ్లీష్ భాష విషయంలో, విద్యార్థుల్లో నిగూఢంగా దాగిఉన్న నైపుణ్యాన్ని వెలికితీయడానికి ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయన్నారు. ఇంగ్లీష్‌లో ప్రావీణ్యం సాధించడం ద్వారా ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని చెప్పారు. ప్రిన్సిపాల్ జి.రత్తయ్య, వైస్ ప్రిన్సిపాల్ జి.ప్రసన్న లక్ష్మి పరీక్షను పర్యవేక్షించారు.

పాలకొల్లులో 252 మంది విద్యార్థులు హాజరు

పాలకొల్లు అర్బన్: పట్టణంలోని ఆదిత్య స్కూల్‌లో సాక్షి స్పెల్‌బీ ప్రాథమిక పరీక్ష మంగళవారం నిర్వహించారు. నాలుగు కేటగిరీల్లో 252 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు. 1, 2వ తరగతుల నుంచి 41 మంది, 3, 4 తరగతుల నుంచి 44 మంది, 5 నుంచి 7వ తరగతి విద్యార్థులు 91 మంది, 8 నుంచి 10వ తరగతి విద్యార్థులు 71 మంది పరీక్ష రాశారు. ఆదిత్య విద్యాసంస్థల డైరెక్టర్ ఎస్‌వీ రాఘవరెడ్డి, ఏవో వాసుబాబు, ప్రిన్సిపాల్ ఎస్.అయ్యపరాజు, వైస్ ప్రిన్సిపాల్ పి.శ్రీలక్ష్మి, ఉపాధ్యాయులు పరీక్షను పర్యవేక్షించారు.

18న కాపు కళ్యాణ మండపం పునఃప్రారంభం

19న కార్తీక వనసమారాధన



కాపు కార్తీక వనసమారాధన పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న సంఘ నేతలు

నరసాపురం: ప్రముఖ ఎన్ఆర్ఐ కొవ్వలి యతిరాజ రామ్మోహన్ నాయుడు అందించిన రూ.1.50 కోట్ల ఆర్థిక సాయంతో ఆధునీకరించిన నరసాపురం తెలగా కాపు కళ్యాణమండపాన్ని ఈనెల 18వ తేదీన ప్రారంభిస్తున్నట్టు నరసాపురం కాపు సంఘం నేతలు చెప్పారు. మంగళవారం స్థానిక తెలగా కళ్యాణ మండపంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో సంఘ జిల్లా అధ్యక్షుడు చినిమిల్లి వెంకటరాయుడు, నరసాపురం నియోజకవర్గ నేతలు డాక్టర్ చినిమిల్లి సత్యనారాయణ, చాంటి సత్యనారాయణ, కోటిపల్లి సురేష్, కోటిపల్లి వెంకటేశ్వరరావు, డాక్టర్ శరిగినీడ రాజ్యలక్ష్మి మాట్లాడారు. 1977లో స్థానికంగా కాపు కళ్యాణ మండపానికి రూపకల్పన జరిగిందని చెప్పారు. గన్నాబత్తుల పెదతాత, పోలిశెట్టి వాసువేదరావు వంటి ఎందరో శ్రమించి నేడు కళ్యాణ మండపాన్ని ఈ స్థితికి తీసుకొచ్చారని తెలిపారు.

రూ.1.50 కోట్లతో ఆధునీకరణ

ఎన్ఆర్ఐ కొవ్వలి యతిరాజరామ్మోహన్ నాయుడు రూ.1.50 కోట్లు ఆర్థిక సాయం చేయడంతో కళ్యాణ మండపాన్ని ఆధునీకరించినట్టు చెప్పారు. ఏసీలు, లిఫ్ట్ సౌకర్యంకూడా ఏర్పాటుచేశామన్నారు. కాపులే కాకుండా అన్ని కులాలవారికి ఈ కళ్యాణ మండపాన్ని ఇస్తున్నట్లు తెలిపారు. 18న కళ్యాణ మండపాన్ని ప్రారంభించడమే కాక, ప్రతి ఏటా సీతారామపురంలో నిర్వహించే కాపు కార్తీక వనసమారాధన కార్యక్రమాన్ని ఈ సంవత్సరం 19వ తేదీన కళ్యాణ మండపంవద్ద ఏర్పాటుచేసినట్లు తెలిపారు. సమావేశంలో కాపు సంఘం నాయకులు పప్పుల రామారావు, చిట్టూరి కృష్ణ, కోటిపల్లి దొరయ్య, గునిశెట్టి శ్రీనివాస్, పోలిశెట్టి రఘురామ్, దాసరి శ్రీను, తెన్నేటి గిరి తదితరులు పాల్గొన్నారు.

కాటన్ పార్కులో అట్లతద్ది వేడుక



నరసాపురంలో మహిళలతో మాట్లాడుతున్న ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు

నరసాపురం: పట్టణంలోని రైల్వేస్టేషన్ రోడ్డులో ఇటీవల అభివృద్ధి చేసిన కాటన్ పార్కులో మంగళవారం రాత్రి అట్లతద్ది పండుగ వెలుగులు కనిపించాయి. వైఎస్సార్ సీపీ బ్రాహ్మణ సెల్ జిల్లా అధ్యక్షుడు సీహెచ్ చినరెడ్డప్ప ధవేజీ సహకారంతో పార్టీ మహిళా విభాగం పర్యవేక్షణలో వైఎస్సార్ సీపీ అట్లతద్ది వేడుక పేరిటతో కార్యక్రమాన్ని సంబరంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ప్రభుత్వ చీఫ్ విప్, స్థానిక ఎమ్మెల్యే ముదునూరి ప్రసాదరాజు హాజరయ్యారు. పూజలు నిర్వహించిన మహిళలతో ఆయన మాట్లాడారు. అట్లతద్ది విశిష్టతను వివరించారు. పండుగలు మన సంస్కృతిలో భాగమన్నారు. మహిళలతో కలసి అల్పాహారం తీసుకున్నారు. పార్కులో విద్యుత్ వెలుగుల మధ్య అట్లతద్ది ఆటలు, పూజలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ కామన నాగిని, పార్టీ పట్టణ మహిళా అధ్యక్షురాలు కాగిత సత్యవాణి, కౌన్సిలర్లు సిర్రా కాంతమ్మ, ద్వారా గంగాభవాని, మల్లాడి శేషవేణి, కస్తూరి ఇందిరాదేవి, వైఎస్సార్ సీపీ నాయకులు బర్రి శంకరం, వంగా కన్నా, నేతల జయరాజు, డ్వాక్రా ఆర్పీలు, వీవోలు పాల్గొన్నారు.

గ్రామాల్లో అట్లతద్ది సందడి

పెనుగొండ: గ్రామాల్లో నవ వధువుల అట్లతద్ది సందడి నెలకొంది. మంగళవారం ఆశ్వీయుజ బహుళ తదియ రోజు కావడంతో మహిళలు కాలువ రేవుల్లో, ఆవులకు పూజలు చేశారు. రాత్రికి చంద్రుడిని దర్శించుకునే వరకు ఉపవాసం ఉంటారు. అట్లతద్ది నాడు మహిళలు ఉత్సాహంగా ఊయల ఊగడం ఆనవాయితీగా వస్తోంది.

నరసాపురం మండలంలో ..

నరసాపురం రూరల్: మండలంలో అట్లతద్ది వేడుకను మహిళలు ఘనంగా నిర్వహించుకున్నారు. సూర్యోదయం నుంచీ ఉపవాస దీక్ష చేపట్టి సాయంత్రం కాలువ రేవుల్లో గౌరీదేవికి పూజలు చేసి అనంతరం చంద్రుడిని చూసి అట్లును నైవేద్యంగా పెట్టి ముత్తైదువులకు వాయినం ఇచ్చారు.

బస్సు యాత్రకు యువత తరలి రావాలి



మాట్లాడుతున్న వినిస్టన్‌బాబు

పాలకొల్లు అర్బన్: సామాజిక సాధికార బస్సు యాత్రకు యువత పెద్ద సంఖ్యలో తరలి రావాలని వైఎస్సార్ సీపీ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు కుంచిలపల్లి వినిస్టన్‌బాబు కోరారు. పాలకొల్లు మండలం పెద గరువులో మంగళవారం యువజనులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈనెల 8వ తేదీన పూలపల్లి మలుపు వద్ద మధ్యాహ్నం 2 గంటలకు బస్సు యాత్ర ప్రారంభమవుతుందన్నారు. సాయంత్రం 4గంటలకు గాంధీ బొమ్మల సెంటర్‌లో బహిరంగ సభ జరుగుతుందన్నారు. ర్యాలీలో యువజనులు పాల్గొనాలని, అలాగే బహిరంగ సభకు మహిళలు తరలి రావాలని కోరారు. సమావేశంలో మండల సచివాలయ కన్వీనర్ పార్శి వెంకటరత్నం, పార్టీ నాయకులు ఆకుల నాగమురళి, ఊటాల చిట్టిరాజు, దేవ రాజేష్, ఏనుగుపల్లి చంద్రశేఖర్, డి శ్రీను, ర్యాలి విజయభాస్కర్, బొంతు విజయ ప్రసాద్, ఊటాల ప్రసాద్, సోడదాసి మోహన్‌కృష్ణ, భూపతి రాజు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ సమైక్యతా దినోత్సవం



నరసాపురం వైఎన్ కళాశాలలో ప్రతిజ్ఞ చేస్తున్న దృశ్యం

నరసాపురం: జాతీయ సమైక్యతా దినోత్సవాన్ని మంగళవారం పట్టణంలో ఘనంగా నిర్వహించారు. వైఎన్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యాన సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ప్రిన్సిపాల్ సీహెచ్ కనకారావు, ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ యాకోబ్ మాట్లాడుతూ స్వాతంత్ర్య ఉద్యమ నేతగా, న్యాయవాదిగా, భారత ఉప ప్రధానిగా వల్లభాయ్ పటేల్ దేశానికి చేసిన సేవలు ఎనలేనివని అన్నారు. దేశ సమైక్యతను కాపాడతామని విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో కళాశాల డీన్ గంధం రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. బీజీబీఎస్ మహిళా కళాశాలలో వేడుక నిర్వహించారు.

విద్యార్థుల ర్యాలీ

పాలకొల్లు అర్బన్: సర్దార్ వల్లభాయ్ పటేల్ దేశ ఐక్యతకు చేసిన సేవలు యావత్ భారతీయులు గుర్తు చేసుకోవాలని లంకలకోడేరు స్కూల్ హెచ్ఎం జీబీజే ప్రసాదరావు అన్నారు. రాష్ట్రీయ ఏక్తా దివాస్ సందర్భంగా మంగళవారం విద్యార్థులు ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేశారు. పాలకొల్లు పట్టణంలోని జీవీఎస్‌వీఆర్ఎం మున్సిపల్ ప్రైమరీ స్కూల్‌లో జరిగిన కార్యక్రమంలో ఎంఈవో–1 గుమ్మళ్ల వీరాస్వామి, ఎంఈవో–2 ఆర్ఎన్‌వీఎస్ గంగాధర శర్మ పాల్గొని రాష్ట్రీయ ఏక్తా దివాస్ ప్రాధాన్యతను విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో హెచ్ఎం రాయపూడి భవానీ ప్రసాద్, విద్యార్థులు పాల్గొన్నారు.

సమానత్వం ప్రతి ఒక్కరి హక్కు



కొంతేరులో మొక్క నాటుతున్న ఎస్సీ కమిషన్ సభ్యుడు చెల్లెం ఆనంద ప్రకాష్

యలమంచిలి: రాజ్యాంగం దేశంలోని ప్రతి ఒక్కరికీ కల్పించిన పౌర హక్కులను సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర ఎస్సీ కమిషన్ సభ్యుడు చెల్లెం ఆనంద ప్రకాష్ కోరారు. పౌర హక్కుల దినోత్సవ సందర్భంగా మంగళవారం కొంతేరులోని శ్రీ కుంతీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం ఆవరణలో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మను ధర్మశాస్త్రం అమలులో ఉన్న కాలంలో సమాజంలో అనేక అసమానతలు ఉండేవన్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత అంబేద్కర్ రచించిన రాజ్యాంగం అమలులోకి వచ్చినప్పటి నుంచి పౌరులందరికీ సమానంగా జీవించే హక్కు లభించిందన్నారు. అయినప్పటికీ సమాజంలో కొన్ని వర్గాలు అసమానతలు చూపుతున్నప్పటికీ రాజ్యాంగం మనకు కల్పించిన హక్కు వలనే ధైర్యంగా పోరాడు గలుగుతున్నామన్నారు. ముందుగా దేవస్థానం ప్రాంగణంలో ఆయన మొక్కలు నాటారు. కార్యక్రమంలో తహసీల్దార్ మాతా సునీల్ కుమార్, ఎంపీడీవో చివటం త్రిశూలపాణి, వీఆర్వో గెద్దం చిన సత్యనారాయణ, గ్రామ కార్యదర్శి తాళ్ల సోమ వెంకటేశ్వరరావు, దేవస్థానం ఈవో మామిడిశెట్టి వీర వెంకట శ్రీనివాస్, పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షురాలు జక్కంశెట్టి భాగ్యలక్ష్మి, సొసైటీ త్రిసభ్య కమిటీ చైర్మన్ జక్కంశెట్టి సుభాష్ చంద్రబోస్, సభ్యులు నిమ్మకాయల సత్యనారాయణ, మాజీ సర్పంచ్ నిమ్మకాయల హిమబిందు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

కుట్టుమెషీన్ల పంపిణీ

సాక్షి, భీమవరం: పేద మహిళలు స్వతంత్రంగా జీవించేందుకు రాజ్‌ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచితంగా కుట్టుమెషీన్లు పంపిణీచేస్తున్నట్టు దళిత ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు గంటా సుందరకుమార్ అన్నారు. భీమవరంలో మంగళవారం ఆరుగురు మహిళలకు రాజ్‌ట్రస్ట్ అధ్యక్షుడు గంటా రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో కుట్టుమెషీన్లను పంపిణీ చేశారు. రూ.వెయ్యి చొప్పున ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో పట్టెం శుభాకర్, జీడీ కరుణాకర్, సాదె మహేష్, దాసరి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

నేడు గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేత

భీమవరం అర్బన్: భీమవరం మండలం పెదగరువు ఉప కేంద్ర పరిధిలో హైటెన్షన్ విద్యుత్ వైర్లపై చెట్టు కొమ్మలు తొలగించుట, వార్షిక మరమ్మతులు నిమిత్తం బుధవారం ఉదయం 9 నుంచి సాయంత్రం 4.30 వరకు విద్యుత్ సరఫరా ఉండదని ట్రాన్స్‌కో ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ పీర్ అహ్మద్ ఖాన్ తెలిపారు. దిరుసుమర్రు, చినగరువు విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

వైఎస్సార్ సీపీ విజయమే లక్ష్యంగా పనిచేయాలి



గోపిని సత్కరిస్తున్న పితాని చిన్నా

పోడూరు: రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ విజయమే లక్ష్యంగా పనిచేయాలని పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) కోరారు. పార్టీ పోడూరు మండల నూతన కన్వీనర్‌గా నియమితులైన పితాని సత్యనారాయణ (చిన్నా) మంగళవారం గోపిని కలిసి శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే రాష్ట్ర ఎస్సీ కమిషన్ సభ్యుడు చెల్లెం ఆనంద ప్రకాష్, పోడూరు జెడ్పీటీసీ గుంటూరు పెద్దిరాజు, పార్టీ దెందులూరు నియోజకవర్గ పరిశీలకుడు యడ్ల తాతాజీ, హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ పెదపాటి పెద్దిరాజులను మర్యాద పూర్వకంగా కలిశారు. ఆయన వెంట పెనుమదం సొసైటీ చైర్మన్ కొత్రపాటి వీరాస్వామి, పార్టీ నాయకులు బళ్ల రాజశేఖర్, ముచ్చర్ల రాము, వడ్లపాటి సురేష్, వడ్లపాటి సుధాకర్, పెచ్చెట్టి ముత్యాలరావు, బీరా రాజశేఖర్, వడ్లపాటి ఆనందరాజు తదితరులు పాల్గొన్నారు.

దోమలతోనే వ్యాధుల వ్యాప్తి

తాడేపల్లిగూడెం రూరల్: దోమల ద్వారానే వ్యాధులు వ్యాప్తి చెందుతాయని తాడేపల్లిగూడెం మలేరియా సబ్ యూనిట్ అధికారి వైవి.లక్ష్మణరావు అన్నారు. మంగళవారం మండలంలోని రామన్నగూడెం, కొండ్రుప్రోలు గ్రామాల్లో ఫీవర్ సర్వే, వెక్టార్ కంట్రోల్, హైజీన్ కార్యక్రమాలను క్షేత్ర స్థాయిలో ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా లక్ష్మణరావు మాట్లాడుతూ ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ లేకుండా చూడాలన్నారు. తద్వారా దోమలు వృద్ధి చెందవన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఆరోగ్య కార్యకర్తలు అనంతలక్ష్మి, ఆరోగ్య సహాయకులు రత్నాజీ, ఇ.కాంతారావు, ఆశాలు, వలంటీర్లు పాల్గొన్నారు.

జేఎల్‌బీ స్కూల్‌లో యూనిటీ ఫర్ రన్

సాక్షి, భీమవరం: జాతీయ ఐక్యత దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక జాన్సీ లక్ష్మీభాయి (జేఎల్‌బీ) మునిసిపల్ గరల్స్ హైస్కూల్లో మంగళవారం ఏకీకృతం ఐక్యత కోరుతూ యూనిటీ ఫర్ రన్ కార్యక్రమం నిర్వహించారు. డీఈఓ ఆర్ వెంకటరమణ మాట్లాడుతూ విద్యార్థుల్లో ఐక్యత ఎంతో అవసరమన్నారు. స్కూల్ హెచ్ఎం శ్రీనివాస్, అసిస్టెంట్ ఏఎంఓ రామకోటేశ్వరరావు పాల్గొన్నారు.